క్లుప్తంగా

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి



మర్రిగూడెం హైస్కూల్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న ప్రజా ప్రతినిధులు



పనసలపాలెం గ్రామంలో మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు

కూనవరం: పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటే కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలని ఎంపీపీ పాయం రంగమ్మ, జెడ్పీటీసీ గుజ్జా విజయ అన్నారు. నాభూమి నాదేశంలో భాగంగా మర్రిగూడెం జెడ్పీ హైస్కూల్‌లో మంగళవారం శిలాఫలకం ఆవిష్కరణ, మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. ఏపీవో శ్రీకాంత్, సర్పంచ్‌లు కట్టం లక్ష్మి, తెల్లం నిరోషా, వైఎస్ ఎంపీపీ కొమరం పెంటయ్య, మాజీ సర్పంచ్ చిచ్చడి మంజుల పాల్గొన్నారు.

మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు

వై.రామవరం: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని , పర్యావరణ పరిరక్షణలో భాగంగా మంగళవారం మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో ఏపీవో ప్రకాశబాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు మొక్కలు నాటారు. పనసలపాలెం సచివాలయం వద్ద ఎంపీపీ కడబాల ఆనందరావు, సర్పంచ్ రోలిపల్లి నరసింహమూర్తి మొక్కలు నాటారు.

మహనీయులను స్మరించుకోవాలి



పెదలువ్వాసింగిలో ప్రతిజ్ఞ చేస్తున్న సచివాలయ సిబ్బంది

జి.మాడుగుల: మహనీయులను అందరూ స్మరించుకోవాలని సొలభం సర్పంచ్ ఐసరం హనుమంతరావు, ఎంపీటీసీ చిన్నారావు, పెదలువ్వాసింగి ఎంపీటీసీ గబ్బాడి సన్యాసిదొర, వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు కె.సత్యనారాయణ తెలిపారు. సొలభం, పెదలువ్వాసింగి సచివాలయాల్లో మంగళవారం నాభూమి- నాదేశం కార్యక్రమం జరిగింది. ముందుగా త్యాగమూర్తుల పేరిట ఏర్పాటు చేసిన శిలాఫలకాలను వారు ఆవిష్కరించి త్యాగమూర్తులను స్మరించుకున్నారు. అనంతరం మొక్కలు నాటారు.

ఉత్తమసేవలకు పురస్కారాలు

గంగవరం: స్థానిక తహసీల్దార్ శ్రీమన్నారాయణకు రంపచోడవరం డివిజన్ స్థాయిలో ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు. ఈ సేవా పురస్కారాన్ని మంగళవారం రంపచోడవరంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవంలో సబ్ కలెక్టర్ శుభం బన్సాల్ అందజేశారు. కొత్తాడ రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయ సహాయకురాలిగా పని చేస్తున్న గ్రేస్‌కు రంపచోడవరం శాసనసభ్యురాలు నాగులపల్లి ధనలక్ష్మి అవార్డు అందజేశారు.

ఎం. కోడూరులో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ

మాడుగుల రూరల్: ఎం. కోడూరు జెడ్పీ హైస్కూలు ఆవరణలో డాక్టరు బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని సర్పంచ్ గొల్లవిల్లి సంజీవిరావు మంగళవారం ఆవిష్కరించారు. స్థానిక పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి గొల్లవిల్లి రాజేష్, వరలక్ష్మి దంపతులు దాతృత్వంతో ఈ విగ్రహం ఏర్పాటు చేశారు.

ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు

మాకవరపాలెం: గిడుతూరు ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో అధిక మార్కులు సాధించిన విద్యార్థులు సింగంపల్లి తనూజ, రెడ్డి లలితారమణి, పోలిరెడ్డి వైష్ణవిలకు ప్రోత్సాహకాలు అందజేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గ్రామానికి చెందిన చిటికెల స్వామినాయుడు జ్ఞాపకార్థంగా మొదటి బహుమతిగా రూ.10 వేలు, ద్వితీయ రూ.7,500, తృతీయ రూ.5 వేలు చొప్పున అందజేశారు. వైఎస్సార్‌సీపీ నేత మూకల బాలకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఎటపాకలో జెండా ఎగుర వేస్తున్న ఎంపీపీ కాక కామేశ్వరి



ఇందుకూరుపేటలో జెండావందనం కార్యక్రమంలో పాల్గొన్న జెడ్పీటీసీ శిరశం సత్యవేణి



రాజవొమ్మంగి మండలపరిషత్‌లో జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ వెంకటలక్ష్మి



కూనవరం ఎంపీడీవో కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ పాయం రంగమ్మ



చింతపల్లి పంచాయతీ కార్యాలయంలో జెండా ఎగుర వేస్తున్న ఎంపీపీ అనూషాదేవి,జెడ్పీటీసీ బాలయ్య

ఆకాశం నిండా మువ్వన్నెల జెండా

అరకులోయటౌన్: జిల్లాలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. స్థానిక సీఏహెచ్ స్కూల్‌లో అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యం వచ్చిందని చెప్పారు. ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఎంపీపీ రంజపల్లి ఉషారాణి , తహసీల్దార్ కార్యాలయంలో జెడ్పీటీసీ శెట్టి రోషిణి, పోలీసు స్టేషన్‌లో సీఐ సీహెచ్. రుద్రశేఖర్, కోర్టులో సూపరింటెండెంట్ సురేష్, పశుసంవర్థక శాఖ కార్యాలయంలో ఏడీ నర్సింహులు, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏఈవో చిన్నయ్యదొర, బెంజిపూర్ లూథరన్ మిషన్ కార్యాలయంలో ఫీల్డ్ డైరెక్టర్ సంజీవ్ కుమార్ జాతీయ జెండా ఎగురువేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వేణుగోపాలరావు, ఎంపీడీవో నగేష్, ఈవో రాజశేఖర్, ఎస్ఐ సంతోష్, ఎడ్వకేట్ బి.సింహాచలం, హ్యూమన్ రైట్స్ ప్రతినిధులు రమేష్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

డుంబ్రిగుడ: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బాక ఈశ్వరి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నాగమ్మ జాతీయ జెండా ఎగురువేశారు. కిల్లోగుడ ఆశ్రమ పాఠశాలలో సర్పంచ్ తౌడమ్మ,ఎంపీటీసీ దేవా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: స్థానిక ఎంపీడీవో,వెలుగు కార్యాలయాల్లో ఎంపీపీ అరిసెల సీతమ్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్థానిక సీఆర్‌పీఎఫ్ పోలీసులు పోలీస్ స్టేషన్‌లో స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో వైస్‌ఎంపీపీలు సత్యనారాయణ, భాగ్యవతి, ఎంపీడీవో రమేష్,ఏపీఎం దేవమంగ తదితరులు పాల్గొన్నారు.ముంచంగిపుట్టుమండల కేంద్రంలో స్థానిక సీఆర్‌పీఎఫ్ జి198 బెటాలియన్ కమాండర్ ఇన్‌స్పెక్టర్ శివరాజ్‌సింగ్ ఆధ్వర్యంలో ఆజాదికా అమృత్ మహోత్సవం ర్యాలీ నిర్వహించారు. భారత్ మాతాకి జై,వందేమాతరం అంటూ నినాదాలు చేశారు.

అనంతగిరి: మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ శెట్టి నీలవేణి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కుమార్, ఏటీడబ్ల్యూవో వెంకటరమణ, ఎంఈవో బాలజీ తదితరులు పాల్గొన్నారు.

పెదబయలు: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ వరహాలమ్మ,జెడ్పీ ఉన్నత పాఠశాలలో జెడ్పీటీసీ కూడ బొంజుబాబు,తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కృష్ణారావు,జీసీసీలో మేనేజర్ గాసి, వెలుగు కార్యాలయంలో ఎంపీడీవో పూర్ణయ్య,ఎస్ఐ మనోజ్‌కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు

హుకుంపేట: మండలంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో,తహసీల్దార్ కార్యాలయాల్లో ఎంపీపీ కూడా రాజుబాబు, ఎంపీడీవో వెంకటరావు,తహసీల్దార్ రాజ్యలక్ష్మిల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. కామయ్యపేటలో స్వాతంత్ర్య సమరయోధుడు మర్రి కామయ్య సమాధి వద్ద స్థానిక సర్పంచ్ బేసు,నాగారాజు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఒంటుబు ప్రియంక,జిల్లా వాణిజ్యా విభాగం అధ్యక్షుడు సామ్యేల్,డీటీ రంగారావు పాల్గొన్నారు. తూర్పు కనుమల్లో అత్యంత ఎత్తైన శిఖరంగా గుర్తింపు పొంది,పర్యటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతున్న సీతమ్మ పర్వతం(జెండాకొండ)పై స్థానిక గిరిజనులు జాతీయ జెండాను ఎగురవేశారు.





ముంచంగిపుట్టులో ర్యాలీ నిర్వహిస్తున్న సీఆర్‌పీఎఫ్ పోలీసులు   జి.మాడుగులలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

రంపచోడవరం: స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద మంగళవారం ఎంపీపీ జాతీయ జెండాను ఎగురవేశారు. జెడ్పీటీసీ పండా వెంకటలక్ష్మి, ఎంపీటీసీలు ఉలవల లక్ష్మి, తుర్రం వెంకటేశ్వర్లుదొర, ఎంపీడీవో బి.హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు. పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ మంగా బొజ్జయ్య జెండాను ఎగురవేశారు.

ఎటపాక: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ బాపిరాజు,పోలీస్టేషన్‌లో సీఐ గజేంద్రకుమార్,సీఆర్పీఎఫ్ క్యాంప్‌లో ఇన్‌స్పెక్టర్ శంకర రామారావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కాక కామేశ్వరి, వెలుగు కార్యాలయంలో మహిళా సమైఖ్య అధ్యక్షురాలు పార్వతి,కేజీబీవీలో హెచ్‌ఎం రమాదేవి,ఎటపాక ఆశ్రమ స్కూల్లో ఎంపీటీసీ బాలకృష్ణ జెండా ఎగురవేశారు.

దేవీపట్నం: మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఎస్ఎంసీ కమిటీ చైర్మన్‌లు, మండల పరిషత్ కార్యాలయం వైస్ ఎంపీపీ గారపాటి మురళీ , గ్రామ సచివాలయాల వద్ద సర్పంచ్‌లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. జెడ్పీటీసీ సభ్యురాలు శిరశం సత్యవేణి తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, అల్లూరి సీతారామరాజు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఎంసీ చైర్మన్ చింతలపూడి వీరబాబు, పోలీసు స్టేషన్‌లో అడిషనల్ ఎస్ఐ జాన్‌కుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు చప్పా చంద్రరాణి, జుర్రా రాజేశ్వరి, ఎంపీటీసీలు గంగదుర్గ, నిర్మలాదేవి, లోవలక్ష్మి, ఎంపీడీవో యాదగిరీశ్వరరావు పాల్గొన్నారు.

కూనవరం: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పాయం రంగమ్మ, కూనవరం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మల్లంపల్లి హేమంత్, తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ జల్లి సత్యనారాయణ, స్థానిక పీహెచ్‌సీలో డాక్టర్ సునీల్ కుమార్ జెండా ఎగుర వేశారు. ఈకార్యక్రమంలో జెడ్పీటీసీ గుజ్జా విజయ, ఎంపీటీసీ కొమ్మాని అనంతలక్ష్మి, వైఎస్ ఎంపీపీలు కొమరం పెంటయ్య, బండారు సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

వై.రామవరం: మండలంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ ఎం.సంతోష్‌కుమార్, సీహెచ్‌సీలో సూపరింటెండెంట్ డాక్టర్ రాహుల్, మండలపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కడబాల ఆనందరావు, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ సీహెచ్ శ్రీనివాసరావు, ఎమ్మార్సీలో జెడ్పీటీసీ కర్ర వెంకటలక్ష్మి, స్టేట్ బ్యాంకు వద్ద బ్రాంచి మేనేజర్ యు.నాగరాజు, వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏవో ఉషారాణి, వెలుగు కార్యాలయంలో ఏపీఎం మధుబాబు, ఉపాధి కార్యాలయంలో ఏపీవో ప్రకాష్‌బాబు, చవిటిదిబ్బలు లూథరన్ చర్చిలో సీఆర్ గొర్లె చిన్నబ్బులు అధ్యక్షతన ఫాస్టర్ గాబ్రియేల్, వై.రామవరం చర్చిలో ఫాస్టర్ బిజే కుటుంబరావుల ఆధ్వర్యంలో పతాకావిష్కరణ చేశారు. ఈకార్యక్రమాల్లో వైస్ ఎంపీపీలు ముర్ల జోగిరెడ్డి, వలాల విశ్వమ్మ, ఎంపీటీసీ వీరమళ్ల సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అడ్డతీగల: స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ బొడ్డపాటి రాఘవ జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. ఎంపీడీవో కె.బాపన్నదొర ఇతర సిబ్బంది వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. పలు పాఠశాలల్లో విద్యార్థులకు వివిధ రకాల ఆటలు, పోటీలు,వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

మోతుగూడెం: మోతుగూడెం, డొంకరాయిల్లో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ ఆకేటి సీత, ఏపీ జెన్ యూనియన్‌కార్యాలయం, అటవీశాఖ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు.

గంగవరం : స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ఎంపీపీ కృష్ణారెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జెడ్పీటీసీ బేబీ రత్నం జాతీయ పతాకాలను ఎగరవేశారు. అనంతరం స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన వేడుకల్లో వారు పాల్గొన్నారు. సర్పంచ్ కలుముల అక్కమ్మ, వైస్ ఎంపీపీ కె.గంగాదేవి తదితరులు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ శ్రీమన్నారాయణ, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ చినబాబు, సబ్ స్టేషన్ వద్ద ఏఈ దొరబాబు, సచివాలయం వద్ద సర్పంచ్ కలుముల అక్కమ్మ తదితరులు జాతీయ జెండాలను ఎగురవేశారు.

వీఆర్‌పురం: మండలంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కారం లక్ష్మి, ఎంఈవో కార్యాలంలో ఎంఈవో లక్ష్మీనారాయణ, వెలుగు కార్యాలయంలో ఎంఎంఎస్ అధ్యక్షురాలు శాంత, ఏఎస్ డీఎస్ సంస్థ కార్యాలయంలో డైరెక్టర్ వి.గాంధీబాబు జెండా ఎగుర వేశారు. ఆజాదికా అమృత మహోత్సవంలో భాగంగా మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటి ప్రతిజ్ఞ చేశారు. ఈకార్యక్రమంలో జెడ్పీటీసీ వాళ్ల రంగారెడ్డి,వైస్‌ఎంపీపీ ముత్యాల భవాని,ఎంపీటీసీ బంధం విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మారేడుమిల్లి : మండలంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సీఐ రమేష్, రెవెన్యూ కార్యాలయంలో ఎమ్మార్వో శ్రీనివాసు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జయంతి, గిరిజన సంక్షేమ బాలురు ఆశ్రమ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ ఎస్.సత్యవేణి జాతీయ జెండాను ఎగురవేశారు.

పాడేరు: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ త్రినాథ నాయుడు, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ వనుము చిట్టిబ్బాయి,ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ సుజాత, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సీహెచ్ రమాదేవి పతాకావిష్కరణ చేశారు.

పండు పడాల్ విగ్రహం వద్ద..

చింతపల్లి: మండలంలోని గొందిపాకలులో స్వాతంత్ర్య సమరయోధుడు బోనంగి పండుపడాల్ విగ్రహం వద్ద కుటుంబ సభ్యులు స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించారు. ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.చింతపల్లిలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఎంపీపీ కోరాబు అనూషాదేవి, జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య,సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు దురియా పుష్పలత, ఎంపీటీసీలు దాసరి దారలక్ష్మి, చిందాడ జయలక్ష్మి, కో-ఆప్షన్ సభ్యుడు నాజర్ వలీ తదితరులు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: మండలంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బోయిన కుమారి, పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ అప్పలసూరి, తహసీల్దారు కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దారు కుమారస్వామి, సీడీపీవో కార్యాలయంలో సీడీపీవో లక్ష్మీదేవి, ఏకలవ్య పాఠశాలలో ప్రిన్సిపాల్ ఎస్.వి. రమణ,బాలికల గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ వరలక్ష్మి, కేజీబీవీలో ఎస్‌వో ఉషారాణి, జీసీసీలో బీఎం మల్లేశ్వరరావు,బాలికల ఆశ్రమ పాఠశాలలో గణేశ్వరరావు గూడెం సచివాలయంలో సర్పంచ్ సుభద్ర జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు రాజేశ్వరి,సరస్వతి,ఆర్ఐ మహాదేవ్, వైస్ ఎంపీపీ ఆనంద్ పాల్గొన్నారు.

జి.మాడుగుల: మండలంలోని జి.ఎం.కొత్తూరు ప్రభుత్వ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, మినీ గురుకులం, గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత బాలుర-1, 2 పాఠశాలల్లో జెడ్పీటీసీ మత్స్యరాస వెంకటలక్ష్మి జాతీయజెండా ఆవిష్కరించారు. అనంతరం ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కె.పద్మ, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కె. అప్పలస్వామి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ శ్రీనివాస్,జీసీసీఎంఎస్ కార్యాలయంలో బ్రాంచి మేనేజర్ కొండబాబు, గురుకులం కళాశాలలో ప్రిన్సిపాల్ పారయ్య, ప్రభుత్వ జూనియర్ కళాశాలో ప్రిన్సిపాల్ కొండన్నదొర, జీసీసీ డీఆర్ డిపోలో జూనియర్ అసిస్టెంట్ మత్స్యరాస సింహాచలంరాజు,జీసీసీ కాఫీ గొడౌన్ వద్ద సూపరింటెండెంట్ మత్స్యరాస రామచంద్రరాజు, పీహెచ్‌సీలో వైద్యాధికారి డాక్టర్ శశికాంత్, సచివాలయాల్లో వైస్ ఎంపీపీ సత్యనారాయణ, ఎంపీటీసీలు మత్స్యరాస విజయకుమారి, గబ్బాడి సన్యాసిదొర జాతీయ జెండాను ఆవిష్కరించారు.

హర్ ఘర్ తిరంగా ర్యాలీ

జి.మాడుగుల: హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా మండలకేంద్రంలో మంగళవారం ఎస్ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసులు, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది విద్యార్థులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.

కొయ్యూరు: మండలంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం, గురుకుల పాఠశాలలో ఎంపీపీ బడుగు రమేష్‌బాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎంపీడీవో లాలం సీతయ్య, వైస్ ఎంపీపీ అంబటి నూకాలు, ఎంఈవో రాంబాబు తదితరులు పాల్గొన్నారు. పోలీసుస్టషన్‌లో సీఐ స్వామినాయుడు,ఎస్ఐలు రాజారావు,లోకేష్‌కుమార్ జెండా ఆవిష్కరించారు. పలు పాఠశాలలు, సచివాలయాల వద్ద హెచ్‌ఎంలు, సర్పంచ్‌లు జెండాలను ఎగురవేశారు.



వై.రామవరంలో జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ కడబాల ఆనందరావు



అడ్డతీగలలో జాతీయ నాయకుల చిత్రపటాలకు పూల మాలలు వేస్తున్న ఎంపీపీ ,ఎంపీడీవో బాపన్నదొర



జీకే వీధిలో పతాకాన్ని ఆవిష్కరిస్తున్న డీటీ కుమారస్వామి



జి.మాడుగుల గురుకుల పాఠశాలలో జెండా వందనం చేస్తున్న జెడ్పీటీసీ వెంకటలక్ష్మి



అనంతగిరిలో మాట్లాడుతున్న ఎంపీపీ శెట్టి నీలవేణి



మారేడుమిల్లి గురుకుల పాఠశాలలో జాతీయ జెండాతో విద్యార్థుల విన్యాసాలు



రంపచోడవరం మండలపరిషత్‌లో...



సమాచారశాఖ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసిన డీపీఆర్వో గోవిందరాజులు



కొయ్యూరులో పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ బడుగు రమేష్



దుంబ్రిగుడలో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ బాక ఈశ్వరి



ముంచంగిపుట్టులో జెండా వందనం చేస్తున్న సీఆర్‌పీఎఫ్ పోలీసులు



పెదబయలులో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ కృష్ణారావు



హుకుంపేటలో కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ రాజుబాబు



కామయ్యపేటలో స్వాతంత్ర్య సమరయోధుడు మర్రి కామయ్య సమాధి వద్ద నివాళులర్పిస్తున్న స్థానిక సర్పంచ్,ఎంపీటీసీ



జెండాకొండపై జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న గిరిజనులు



వీఆర్ పురంలో మొక్కలు నాటుతున్న నాయకులు

ప్రజల వద్దకు 'పెదలబుడు పాలకవర్గం'

అరకులోయటౌన్: పెదలబుడు మేజర్ పంచాయతీలో ప్రజల సమస్యల పరిష్కారానికి వీలుగా త్వరలో ప్రజల వద్దకు పెదలబుడు పాలవర్గం పేరిట కార్యక్రమం నిర్వహించనున్నట్టు సర్పంచ్ పి.దాసుబాబు తెలిపారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి వెంటనే వాటిని పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టేందుకు ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్టు చెప్పారు. అనంతరం పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు, విద్యుత్, తాగునీటి సరఫరా చేసే సిబ్బంది 30 మందికి పంచాయతీ తరఫున నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈవో రాజశేఖర్, ఎంపీటీసీలు ఎల్.బి. భీమరాజు, దురియా ఆనంద్, శత్రుఘ్న, ఉప సర్పంచ్ విజయ నిర్మల, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



పారిశుధ్య కార్మికులకు నిత్యావసర సరకులు అందజేస్తున్న సర్పంచ్, వార్డు సభ్యులు



రంపచోడవరంలో ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే

పీహెచ్‌సీ భవన నిర్మాణం పరిశీలన

కె.కోటపాడు: లంకవానిపాలెం పీహెచ్‌సీ నూతన భవన నిర్మాణాన్ని యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని ఎంపీపీ రెడ్డి జగన్ మోహన్ తెలిపారు. రూ.1.60 కోట్లతో నిర్మిస్తున్న భవన నిర్మాణాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలతో పనులు చేపట్టాలని నిర్మాణదారులకు సూచించారు.